18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 2 ఏప్రిల్ 2025 | పేజీలు 9

## పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడిన జిల్లా ఇన్‌చార్జ్ అధికారి

**నారాయణ వనం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**పింఛన్లు క్రమం తప్పకుండా ఇంటి వద్దనే అందిస్తున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా పెద్ద ఎత్తున పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేసి పేద వారికి అండగా నిలుస్తోందని, ప్రభుత్వం పట్ల పలువురు పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,62,841 మంది

ఫించన్‌దారులకు సుమారు మిగతా 2లో



# ఎమ్మెల్యేలకు పీజీఆర్ఎస్ లాగిన్

* ప్రజా సమస్యల పరిష్కార పర్యవేక్షణకు అవకాశం
* బుధవారం వినతులు ఆన్‌లైన్‌లో నమోదు



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. గతంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల్లో అందే వినతలను మాత్రమే ఆన్‌లైన్లో నమోదు చేసి వాటి పరిష్కార తీరును అధికారులు మాత్రమే పర్యవేక్షించేవారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు అయిన ఎమ్మెల్యేలను ఇందులో భాగస్వామ్యం చేసింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక పీజీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేలను భాగస్వాములను చేస్తూ లాగిన్ అవకాశాన్ని కల్పించారు. దీంతో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరిగే ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల్లో, ఎమ్మెల్యేలకు వచ్చిన వినతులను నేరుగా పీజీఆర్ఎస్ ఆన్‌లైన్లో నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించవచ్చు. ఇదే సమయంలో మిగతా 8లో

# ఆక్రమణల్లో తిరునగరి

**రోడ్డుపైకి విస్తరించిన వ్యాపారాలు**

**పట్టించుకునే నాథుడే లేడు**

**రోడ్డుకు ఇరువైపులా పుట్ పాత్ ఆక్రమణలు**

**మామూళ్ల మత్తులో కిందిస్థాయి మున్సిపల్ అధికారులు**

**సాయంకాలం అయితే షాప్‌కి ఎంత అని మామూలు వసూళ్లు**

**రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న వ్యాపారులు**



ప్రధాన కూడళ్లు వద్ద రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు

**శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరపాలక సంస్థ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కొందరు ప్రధాన కూడళ్లను ఆసరాగా చేసుకుని రోడ్డుపైకి వ్యాపారాలు విస్తరింప జేస్తున్నారు. రోడ్డువైపు వేరొక వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొల్పుతో ఇస్తారాజ్యంగా రోడ్డును సైతం ఆక్రమించేస్తున్నారు పక్క ప్లానింగ్ ప్రకారం చిన్న షాపును అద్దెకు తీసుకొని దానికి అనువుగా ముందున్న రోడ్డును నిదానంగా ఆక్రమించేస్తున్నారు, దానికి తోడు రాజకీయ నాయకులు అండదండలు మెండుగా ఉండడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారు.**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పట్టణంలోని లీలామహల్ సెంటర్ వద్ద పలు వ్యాపారాలు రోడ్డుకు ఆక్రమించి ఉన్నాయి. ఈ రహదారిపై నుండి అనేక వాహనాలు వెళ్ళవలసిన పరిస్థితి ఉంది. బిర్యానీ సెంటర్లు, సూపర్ బజార్, మెకానిక్ షాపులు అధికంగా ఉన్నాయి. ఇవి అన్నీ కాల్వ గట్టుపై ఉంటూ, ప్రధాన రహదారిని ఆసరాగా చేసుకుని వ్యాపారాలు రోడ్డుకు ఆక్రమించి ఉన్నాయి. భారీ వాహనాలకు దారి ఇవ్వలేని పరిస్థితి ఇక్కడ ప్రతి నిత్యం చూస్తూనే ఉన్నాం.

**ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అలిపిరి వరకు...** రోడ్డుపైకి ఆక్రమించిన వ్యాపారులు, రోడ్డుపైనే వాహనాల పార్కింగ్ వరకు గల ప్రధాన రహదారి అక్రమలతో నిండిపోయింది. వాహనాలు టర్నింగ్ తిరగాలంటే పెద్ద సాహసమే చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ వాహనాలకు దారి ఇవ్వకపోగా ప్రతి నిత్యం ఏదొక గొడవలు అక్కడ చోటు చేసుకొంటున్నాయి.

**అన్నమయ్య సర్కిల్...** అన్నమయ్య సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి పలువురు వ్యాపారస్తులు యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సైడ్ కాల్వలు దాటి రోడ్డును ఆక్రమించి నడిరోడ్డు పైకి వ్యాపారాలు మిగతా 8లో

# తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలు తిష్ట

**కనీస వసతులు కరువు...**
**కార్యాలయంలో నేర్రులు బారిన గోడలు**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పైపైన మెరుగులు దిద్దుతూ లోన భయం ఆందోళనలు చెందుతూ విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా కరువవడంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రూరల్ మండలం తహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల కొరకు విచ్చేసిన అర్జీదారులు, ఇతరులు, కార్యాలయం లోపల ఉన్న తుడా నిధులతో నిర్మించిన రిసెప్షన్ సెంటర్‌కి తాళాలు వేయడంతో అక్కడ ఎండలకు తాళలేక కార్యాలయం పక్కనున్న చెట్ల నీడను ఆశ్రయించాల్సి వస్తుంది. అదేవిధంగా మండే ఎండలకు కనీసం దాహం తీర్చుకోవడానికి కూడా అక్కడ గుక్కుడు నీళ్లు ఏర్పాటు చేయలేని పరిస్థితి, ఇక పోతే అక్కడ మరుగుదొడ్లు లేక, తిరుపతి రూరల్ మండలం తహసిల్దార్ కార్యాలయం వెనుకున్న ఉపాధి హామీ పథకం డ్వామా కార్యాలను గాని, పక్కనున్న యూత్ హాస్టల్‌లో వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. కార్యాలయం లోపల పేచ్చులు ఊడి, గోడలు నెర్రులు ఏర్పడడంతోఉద్యోగస్తులు భయంతో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు స్పందించి కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు, ప్రస్తుతం కాస్తున్న మిగతా 2లో




**తిరుపతి రూరల్ మండలంలో దాదాపుగా 29 రెవెన్యూ పంచాయతీలు, 32 గ్రామ పంచాయతీలు కలవు. తిరుపతి రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి దాదాపుగా సర్టిఫికెట్లు, భూ సమస్యలు ఇతరత్రా పనుల మీద ఎక్కువ మంది ప్రజలు తిరుపతి రూరల్ మండల కార్యానికి విచ్చేస్తుంటారు అయితే ఇక్కడ కనీస మౌలిక సౌకర్యాలు కరువని చెప్పవచ్చు.**

## కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

4లో



## వెంకన్నపాలెం ఘర్భకండ్రిగ భూ సమస్యకు పరిష్కారం

**కోట, మేజర్ న్యూస్:** కోట మండలం వెంకనపాలెం ఘర్భ కండ్రిగ భూ సమస్య ను పరిష్కరించాలని గూడూరు శాసన సభ్యులు పాశిం. సునీల్‌తో కలిసి వెంకన్న పాలెం సర్పంచ్ కోకర్ల మధుయాదవ్, గ్రామస్తులు కలిసి జేసీకి వినతి పత్రాన్ని సమర్పించారు. వెంకన్నపాలెంలో దీర్ఘ కాలికంగా ఉన్న ఘర్భ కండ్రిగ భూ సమస్యను పరిష్కారించమని పలుమార్లు శాసన సభ్యులు పాసిం సునీల్‌కు గ్రామస్తులు పలు మార్లు తెలియజేశారు. స్పందించిన శాసన సభ్యులు ముఖమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం శాసన సభ్యులు తిరుపతి కలెక్టరేట్ లో జేసీ దృష్టికి తీసుకెళ్లారు. గత 10 సంవత్సరాలుగా ఈ భూములు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరుగుచున్నా తాసీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్ జరగడం లేదన్నారు. దీనివల్ల క్రయ విక్రయాలు లేక రైతులు నష్ట పోతున్నారన్నారు. సానుకూలంగా స్పందించిన జేసీ రీసర్వే చేయించి సమస్యను పరిస్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు యాదవ్,వెంకన్నపాలెం గ్రామస్తులు గుర్రం రాజు, బుడ్డయ్య, సుధాకర్, కార్తీక్,లింగంటి శ్యాము,పురిణి సుబ్రహ్మణ్యం, శ్రీవాసులు పాల్గొన్నారు.



## పశుసంవర్థక సహాయకులు షేక్ షహిదుల్లా సస్పెండ్

**ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్**

**పెన్షన్ డబ్బుతో పరారైన షేక్ షహిదుల్లాపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సత్యవేడు ఎంపిడిఓ**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** షేక్ షహిదుల్లా, పశు సంవర్ధక శాఖ సహాయకులు, రైతు సేవా కేంద్రం, కాలమనాయుడు పేట, సత్యవేడు మండలం వారు పలుమార్లు తన విధులకు అనధికారంగా గైర్హాజరు అవుతూ, రైతుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, అధికారులతో విధేయత లేకుండా ప్రవర్తించడంతో పాటు తన విధుల నిర్వహణలో విఫలం అయ్యారని. శాఖాపరమైన పధకాల అమలులో పశుకామందులకు అవసరమైన సమయాలలో పశువైద్య సేవలు అందించుటలో పూర్తిగా విఫలమైనందున, పలుసార్లు సదరు ఉద్యోగికి హెచ్చరించినప్పటికి తన వైఖరిలో ఎలాంటి మార్పు లేనందున సదరు ఉద్యోగిని పెండింగ్ ఎంక్వయిరీ కింద నేడు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. సదరు ఉద్యోగి మంగళవారం కాలమనాయుడు పేట సచివాలయం పరిధిలో 63 మంది సామాజిక పింఛను దారులకు పంపిణీ చేయాల్సిన రూ. 2,63,000 మొత్తం సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ డబ్బులను పంపిణీ చేయకుండా విధులకు హాజరు కాకుండా పింఛను మొత్తాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అతనిపై చార్జెస్ ఫ్రేం చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సత్యవేడు ఎంపిడిఓ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయండి

**డి.ఆర్.డీ.ఏ పీడీ శోభన్ బాబు దిశా నిర్దేశం**

**వెలుగు ఎన్యుమరేటర్స్ శిక్షణ తరగతులలో డి.ఆర్.డీ.ఏ పీడీ**




**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** మహిళల అభ్యున్నతే ధ్యేయంగా వెలుగు ఉద్యోగులు, సిబ్బంది, ఎన్యుమరేటర్స్ పనిచేయాలని డి.ఆర్.డీ.ఏ పీడీ శోభన్ బాబు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పిచ్చాటూరు వెలుగు కార్యక్రమానికి విచ్చేసిన పిడి శోభన్ బాబు ఎన్యుమరేటర్స్‌కు జరుగుతున్న వార్షిక రుణ జీవనపాదుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదు మహిళా సంఘాలకు ఒక ఎన్యుమరేటర్ ఉన్నారని వారి ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు సంఘాలకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్యుమరేటర్స్ వారి పరిధిలోని సంఘాలలో లోటు పాట్లను గుర్తించి సరి చేయడంతో పాటు సంఘాలలోని సభ్యుల వివరాలను సర్వే చేసి వారికి ఇచ్చిన మొబైల్ యాప్‌లో సమగ్రంగా పొందుపరస్తారన్నారు. తద్వారా మహిళల మధ్య ఆర్థిక అసమానతలను గుర్తించి వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి, మహిళల అభ్యున్నతికి సహకరిస్తారన్నారు. ఈ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయడానికి ఎన్యూమరేటర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పిడి శోభన్ బాబు వెల్లడించారు. అంతకు ముందు కీలపూడిలోని అభయ ఆంజనేయస్వామి ఆలయానికి పిడి శోభన్ బాబు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పీడీకి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం చంద్రకళ, సీసీలు సుబ్రహ్మణ్యం, రజిని, నాగేంద్ర రావు, విఓఏలు, సంఘ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడిన జిల్లా ఇన్‌చార్జ్ అధికారి

(మొదటిపేజీ తరువాయి)

రూ. 111.82 కోట్లు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నారాయణవనంలో ఎన్టీఆర్‌భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని డి ఆర్డీఏ పిడి శోభన్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు పెన్షన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లా ఇన్చార్జి అధికారి కోన శశిధర్ వీడియో కాల్ ద్వారా సంబంధిత ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల లబ్ధిదారులతో వారు ఫించన్ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి పెన్షన్లను సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీసి, సదరు పెన్షన్ వారి కుటుంబానికి ఆసరాగా ఉందా అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్ తమకు ఎంతగానో ఆసరాగా ఉందని జిల్లా ఇంచార్జి ప్రత్యేక అధికారికి, కలెక్టర్‌కు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు వారి జీవనానికి ఆసరాగా ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజికభద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, తాసిల్దారు జయరాములు, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలు తిష్ట

(మొదటిపేజీ తరువాయి)

మండే ఎండలకు తాగడానికి నీటి సౌకర్యం కల్పించాలని, కార్యాలయానికి విచ్చేసిన వారు కూర్చోవడానికి తుడా నిధులతో నిర్మించిన రిసెప్షన్ గదిని శుభ్రం చేసి అర్జీదారుల కొరకు కేటాయించాలని, అలాగే మరుగుదొడ్ల నిర్మాణం సమస్యను పరిశీలించాలని, సిబ్బంది కొరకు కార్యాలయం లోపల నెర్రులు బారిన గోడలను సరిచేసి, కరెంటు పోతే ఇబ్బందిగా ఉండడంతో ఒక జనరేటర్ ఏర్పాటు చేయాలని కోరుదాం.







## ప్రమాదంలో తిరుమల భద్రత.. భక్తుల రక్షణ కోసం కేంద్రం జోక్యం అవసరం

**ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి తిరుపతి గురుమూర్తి ఎంపీ లేఖ**

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:**



తిరుమలలో ఇటీవల భద్రతా లోపాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి లేఖ రాశారు. ఈ భద్రతా లోపాలు భక్తుల జీవితాలను ప్రమా దంలో పడేయడంతో పాటు, వెంకటేశ్వర స్వామివారి పవిత్ర ఆలయ పవిత్రతను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమింపబడిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత పరిపాలణా వ్యవస్థ భద్రతా చర్యలను సమర్థంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. తిరుమలలో భద్రత లోపాల గురించి ఈ లేఖలో వివరిస్తూ భక్తులు, భక్తులు పవిత్రంగా బావించే తిరుమల భద్రత ప్రమాదంలోకి నెట్టబడిందని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి ముందు జనవరి 8న తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. యాభై మందికి పైగా భక్తులు గాయపడ్డారన్నారు. ఈ విధ్వంసకర సంఘటన జరిగినప్పటికీ, టిటిడి పరిపాలనలో అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నారు. భద్రతా చర్యలు పర్యవేక్షణకు ప్రత్యేక అదికారి లేకపోవడం భద్రత గణనీయంగా పడిపోయిందని తెలిపారు. తిరుమల భద్రతకు బాధ్యత వహించే వ్యవస్థల మధ్య సమన్వయం కొరవడడం సమస్యను మరింత తీవ్రతరం చేసిందని తెలియజేశారు.

రెండు రోజుల క్రితం విజిలెన్సు తనికీలలో ఏకంగా మద్యం పట్టుబడటం బెల్టు షాపు నడుపుతున్నారు అని వార్తలు రావడం శోచనీయమని ఎంపీ అన్నారు. అన్నదానం క్యూ లైన్ లో సరైన నియంత్రణ లేక భక్తులు ప్రమాదానికి గురైన సంఘటన ప్రస్తుత భద్రతా అమలులో ఉన్న లోపాలను బయటపెట్టిందన్నారు. జనవరి 20 తారీఖున అలిపిరి చెక్‌పాయింట్ వద్ద భద్రతా వైఫల్యం వలన భక్తులు మాంసాహార పదార్థాలు (ఎగ్ బిర్యానీలు) తిరుమలకు తీసుకువెళ్లి తిన్నారని తెలిపారు. ఇది ఆలయ పవిత్రతను దిగజార్చే చర్యగా భావించాలని పేర్కొన్నారు. మార్చి నెలలో అలిపిరి చెక్‌పాయింట్ ద్వారా నిషేధిత పదార్థాలు (మద్యం, గంజాయి) తీసుకువచ్చి తిరుమలలో వినియోగించిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. మార్చి చివరి వారంలో అటవీ శాఖ అధికారులు టీటీడీ అనుమతి లేకుండా పాపవినాశనం జలాశయంలో బోటింగ్ నిర్వహించారు. టీటీడీ ఈ ఘటనపై స్పందించాల్సిన అవసరాన్ని నిర్లక్ష్యం చేయడం, భద్రతా విభాగాల మధ్య సమన్వయం లోపించిందని స్పష్టంగా తెలియజేస్తోందని తెలిపారు. నిన్నటికి నిన్న మానసిక స్థిరత లేని వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో ఎలాంటి తనిఖీ లేకుండా అలిపిరి చెక్ పాయింట్‌ను దాటి తిరుమల ఘాట్ రోడ్డులో ప్రయాణించి తిరుమలకు చేరుకున్న ఘటన తీవ్ర భద్రతా లోపాన్ని సూచిస్తుందని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల భక్తుల రక్షణ, భద్రత కోసం అత్యవసరంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తిరుమల భద్రతను పటిష్టపరిచేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర క్షేత్రం భద్రతా పరంగా మరింత బలమైన ప్రణాళికలు అవసరమని, భక్తుల రక్షణకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీని, హెూం మంత్రి అమిత్ షాని కోరారు.

## ఘనంగా రాజారెడ్డి జన్మదిన వేడుకలు

నాయుడుపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నాయుడు పేట పట్టణంలోని కాళహస్తి హైవే పి.మహేష్ రెడ్డి అధ్వర్యంలో వైసిపి జిల్లా కార్యదర్శికామిరెడ్డి రాజారెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజారెడ్డికి మహేష్ రెడ్డి శాలువాలు కప్పి, పూలమాలలు, వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు యువత పాల్గొన్నారు.



## ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

చిట్టమూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరు స్తుందని చిట్టమూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని యల్లశిరి ఎగువ గిరిజన కాలనీలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, పెంచి ఇస్తామన్న రూ.4వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను మాట నిలబెట్టుకుంటూ పంపిణీ చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అజెండాగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, నాయకులు గుండుబోయిన రామయ్యతో కలిసి పింఛన్ పంపిణీ చేశారు.



## మదన మోహన్‌కు ఘన సత్కారం

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మదన్మోహన్ పదవి విరమణ పొందడం జరిగింది. దంపతులును శ్రీకాళ హస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్య క్షులు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి పూలమాల వేసి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, శ్రీకాళహస్తి నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి. సురేష్, బల్రి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.





## ఇంచార్జ్ ఎంపీడీఓగా పురుషోత్తం

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: వెదురుకుప్పం ఇన్చార్జి ఎంపీడీఓగా పురుషోత్తమను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వెదురుకుప్పం ఎంపీడీఓగా పని చేస్తున్న అమర్నాథ్ బదిలీపై వెళ్లారు. ఈవోపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తంకు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఎంపీడీవోను నియమించే వరకు పురుషోత్తం ఎంపీడీఓగా వ్యవహరించనున్నారు.

## నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నియంత్రించండి

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యదేచ్ఛగా నడుపుతున్న బెల్టు షాపులు నియంత్రించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తు న్నాయని. వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని, కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న వారి ప్రభుత్వ లైసెన్సులు షాపులు యాజమాన్యంపై చర్యలు తీసు కోవాలని శ్రీకాళహస్తి ఎక్సైజ్ సీఐకి శ్రీకాళహస్తి సిపిఐ పార్టీ నాయకులు మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



## పోక్సో కేసులో ముద్దాయిలు అరెస్ట్

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 42/2025 గా నమోదు చేసిన పోక్సో కేసులో పలమనేరు రూరల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్ పలమనేరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ముద్దాయిలైన బైరెడ్డిపల్లి మండలం, చిక్కనపల్లి గ్రామానికి చెందిన లేట్ గోవిందప్ప కుమారుడు హేమంత్, పెద్దపంజాణి మండలం, పెనుగొలకల గ్రామానికి చెందిన వెంకటరమణలను మంగళవారం పలమనేరు టౌన్, గుండుబావి వద్ద అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్ నిమిత్తం పలమనేరు కోర్టులో ముద్దాయి లను హాజరుపరచగా ఇంచార్జ్ మెజిస్ట్రేట్ 15 రోజులు జుడిషియల్ రిమాండ్ విధించినట్లు పెద్దపంజాణి ఎస్సై ధనుంజయరెడ్డి తెలిపారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా పెద్ద ఎత్తున పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేసి పేద వారికి అండగా నిలుస్తోందని, ప్రభుత్వం పట్ల పలువురు పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పల్లె వీధి, ఎల్లపురెడ్డి కాలనీల్లో పెన్షన్లు పంపిణీ చేశారు. నగరంలో 18,714 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 21లక్షల 47వేల రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యే తెలి పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతి నెలా ఒకటవ తేదీ ప్రభుత్వం ఇస్తోందని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లబ్ధి దారులకు పెంచిన పెన్షన్‌ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తోందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్ల తీసుకుందని ఆయన ఆరోపించారు. లబ్ధి దారులకు ఇచ్చిన పెన్షన్ కన్నా గత ప్రభుత్వం పబ్లిసిటీ కి పెట్టిన ఖర్చే ఎక్కువని ఆయన విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ముందున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత సీఎం, డిప్యూటీ సీఎం ఇస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత అనిపించు కున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షం అనేది లేకుండా ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఎస్కే బాబు, నరసరేంద్ర, బుల్లెట్ రమణ, తిరుత్తణి వేణుగోపాల్, దూది శివ, జేడబ్ల్యూ విజయ్‌కుమార్, మహేష్ యాదవ్, రవి, విజయ లక్ష్మి, రాజా రెడ్డి, బాబ్జీ, మనోజ్, సునీల్ చక్రవర్తి, అశోక్, కోదండ, బాలాజీ, ఇసుకొండ సుబ్రమణ్యం, వరప్రసాద్, నరసింహ యాదవ్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, అముదాల వెంకటేష్, కుప్పయ్య, జగదీష్, జ్ఞాన, హేమ, అనితా, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.





## టీడీపీ తీర్థం పుచ్చుకున్న శ్రీకాంత్ రెడ్డి

పుంగనూరు, మేజర్‌న్యూస్: సదుం మండలంలో మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ వైఎస్ఆర్ సిపి నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తన అనుచర వర్గమైన వందల కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు చల్లా రామచంద్రారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శ్రీకాంత్ రెడ్డి వారి అనుచరులు మాట్లా డుతూ గతంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దాడులు అవమానాలు గురించి వివరించి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి చూసి మేము పార్టీలో చేరుతున్నాం అన్నారు కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి టిడిపి జెండాను సదుం మండలంలో రెపరెపలాడేలా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

రొంపిచెర్ల, మేజర్‌న్యూస్: రొంపిచెర్లలో పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. రొంపిచెర్లలో 2 పరీక్షా కేంద్రాల్లో 270 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. విద్యాశాఖ అధికారులు బాలుర ఉన్నత పాఠశాలలో 171 మందికి, బాలికల ఉన్నత పాఠశాలలో 99 మంది విద్యార్థు లను కేటాయించారు. పబ్లిక్ పరీక్షల్లో ప్రతి ఏడాది కాపీయింగ్ జరుగుతున్నదని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు ఫిర్యాదు చేయడంతో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం చడం జరిగింది. దీంతో సీసీ కెమెరాలు బిగించడం జరిగింది. దీంతో గుర్తు తెలియని దొంగలు రెండు సీసీ కెమెరాలను చోరీ చేయడం జరిగింది. దీంతో అందరి దృష్టి రొంపిచెర్ల పరీక్ష కేంద్రాల పైనే ఉండటంతో అధికారులు పరీక్షల్లో ఎలాంటి అక్ర మాలు జరగకుండా పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద సిటింగ్ స్క్వాడ్, 144 ను పటిష్టంగా అమలు చేశారు. దీంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం సోషియల్ పరీక్షతో పరీక్షలు ముగిశాయి.



## భూపతి రెడ్డిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి.. రేకల చేనులు ఉద్రిక్తత



రామచంద్రపురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేఖలచేను గ్రామా నికి చెందిన భూపతి రెడ్డిపై సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తు లు దాడికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల మేరకు రేకలచేను గ్రామం లోని వినాయకస్వామి ఆలయం వద్ద భక్తులు భజనలు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన బి ,లీలా ప్రకాశ్ రెడ్డి ఆలయం వద్దకు చేరు కొని మైక్‌సెట్ సౌండ్ తగ్గించాలని కోరారు. ఈ క్రమంలో భక్తులకు లీలా ప్రకాశ్ రెడ్డికి మధ్య వాదోపవాదాలు జరిగాయి దీంతో ఆయన మైకును లాగుకొని మీ సంగతులు తెలుస్తా అని వెళ్ళిపోతూ ఉండగా భూపతి రెడ్డి తన మొబైల్ ఫోన్లు వీడియోను చిత్రీకరించి అదే గ్రామా నికి చెందిన రాజశేఖర్ రెడ్డికి పంపించాడు. రాజశేఖర్ రెడ్డి ఈ విష యాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఈ విషయంపై సోమ వారం లీలా ప్రకాశ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా సోమవారం రాత్రి భూపతి రెడ్డి తన ఇంటి వద్ద ఒంటిగంట సమయంలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు చాకుతో గొంతు, పొట్టపై దాడి చేస్తూ ఉండగా భూపతి రెడ్డి గట్టిగా కేకలు వేయడంతో అదే గ్రామానికి చెందిన స్థానికులు 108అంబులెన్స్‌లో రుయా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ట్రైని ఐపీఎస్ హేమంత్, డీఎస్పీ ప్రసాదు, సీఐ సుబ్బరామిరెడ్డి, ఎస్సై రవీంద్రనాథ్, సంఘటన స్థలానికి చేరుకొని వివరాల తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సంఘట నలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎస్‌టిఎఫ్ బలగా లతో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శ్రీకోదండరామస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 6 నుండి14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 9 నుండి 10 గంటలవరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటాప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈనెల 6వ తేదీ ఉదయం 8 నుండి 9 గంటల మధ్య ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈనెల 10వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు హనుమంతవాహనంపై స్వామివారు విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈనెల 11వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఈనెల 12వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఉరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. రూ.750 చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఈనెల 14వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు వసంతోత్సవం నిర్వహించనున్నారు. తరువాత ఉదయం 10 నుండి 10.30 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈనెల 15వ తేదీ ఉదయం 10.30 నుండి రాత్రి 11.30 గంటల వరకు శ్రీ రామపట్టభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఊంజల సేవ జరుగనుంది.

# అన్ని విధాలా గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే అమర్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** గ్రామాల సర్వతోముఖాభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని కీలపల్లి పంచాయతీ జే.ఆర్. కొత్తపల్లిలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువులకు నీటి తొట్టెల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో 62 లక్షల రూపాయలతో 187 నీటి తొట్టెలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలు చేసుకునేందుకు అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని గ్రామాలలో రోడ్లు,మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రవికుమార్, అసిస్టెంట్ పిడి ఎస్ రవికుమార్, ఎంపీడీవో సురేష్ కుమార్, తహసిల్దార్ మాధవరాజు, ఏపీవో శ్రీనివాసులు, ఏపీఎం హరినాథ్ లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, నాగరాజు రెడ్డి, ఆల్ల కుప్పం రాజన్న, మునస్వామి రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులు ఉన్నారు.




# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని సురేంద్ర నగర్ పంచాయతీలో ఉన్న అరుంధతి వాడలో ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛలను ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ లబ్ధిదారులకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలకు దాదాపు 98 శాతం పింఛన్లు పంపిణీ చేశారు. ఆ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ లోను పూర్తి చేయాలని, మురికి కాలువ నిర్మించాలని, కమ్యూనిటీ భవనం నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకోవడంతో ఈ సమస్యలన్నిటిని త్వరగా పరిష్కరిస్తామని గ్రామస్తులకు చెప్పడంతో జీవితాంతం ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని మహిళలు తెలిపారు. అనంతరం మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ నాగరాజు, స్థానిక సర్పంచి పెరియ స్వామి, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయాదవ్, జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్, మండల కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, రాష్ట్ర రైతు కార్యనిర్వాక కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, సంధాని, రవికుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, సుబ్రహ్మణ్యం సోమశేఖర్, అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, చంద్రమౌళి, మాజీ డి ఎల్ డి హెచ్ చైర్మన్ అక్కల తిరుమలనాథ్, ధనంజయ రాజు, మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకుడు రాజశేఖర్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో మౌలిక వసతులు మెరుగు పరుస్తాం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో మంగళవారం గేట్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మార్కెట్ లో కనీస వసతులు మెరుగుపరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్ లో వినియోగదారులు పరిశుభ్ర వాతవరణంలో కొనుగోలు చేసేలా చూడాలని వ్యాపారులను ఆయన కోరారు. రిటైల్, హెూల్ సేల్ వ్యాపారులు కలిసిమెలిసి మెలగాలని ఆయన సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక మార్కెట్ టెండర్లను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. 2023 - 2024 లో 2 కోట్ల 58 లక్షలు పలుకగా 2024 - 2025 లో 4 కోట్ల 81 లక్షలు, 2025 - 2026 లో 4 కోట్ల 76 లక్షలు టెండర్ పాడటమే దీనికి ఉదాహరణ అని ఆయన చెప్పారు. గత పాలనలో నాయకులు తమ బినామీలను పెట్టి తక్కువకు టెండర్స్ దక్కించుకుని మున్సిపాల్టీ కి నష్టం కలిగించారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్కే బాబు, అన్నా అనితా యాదవ్, పులిగోరు మురళీ, దొరై రాజ్, మునిచంద్ర, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, కేఎంకే లోకేష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని మన్నారు పోలూరు పూసలు కాలనీలో ఉన్న వృద్ధులకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. విజయశ్రీ చేతుల మీదుగా ఎన్టీఆర్. భరోస పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా వృద్ధులకు 3 వేల నుండి 4 వేలు, వికలాంగులకు 4 వేల నుండి 6 వేలకు పెంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. నియోజక వర్గంలో ప్రతి నెల 17 కోట్ల రూపాయలు పంపీణీ చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క హామీని నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర 0 అప్పుల్లో ఉన్నప్పటికి ప్రతి నెలా 1 తేదీ ఉద్యోగస్తులకు జీతాలు, పించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి తిరు మూరు సుదాకర్ రెడ్డి, పట్టణ దేశం పార్టీ



అధ్యక్షులు ఆకుతోట రమేష్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చ మాదవ నాయుడు, యం. సాయి, శ్రీనివాసులు, సురేష్ నాయుడు, పామూరు మున స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేస్తాం

- జిల్లాలో 96 పాఠశాలలు ఎంపిక
- జ్ఞాన జ్యోతి, ఎఫ్ ఎల్ ఎన్,టీ టీఎఆర్‌ఎల్‌ను పటిష్టం చేస్తాం
- సమగ్ర శిక్ష ఏ పీ సి వెంకటరమణ స్పష్టం



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీ ఎం శ్రీ) ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తామని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు జిల్లాలో 2024 - 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 40 పాఠశాలలలో పీఎం స్ర్తీ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా 2025 -2026 విద్యా సంవత్సరం కాను మరో 52 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ఒక్కో పాఠశాలకు మంజూరయ్యే కోటి రూపాయల నిధులతో క్రీడా మైదానాలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్లల అభివృద్ధితో పాటు ఆయా పాఠశాలలకు అవసరమయ్యే మౌలిక వసతులను కల్పించుకునే విసులుబాటు ఉంటుందన్నారు. నూతన విద్యా విధానం క్రింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక విద్య ప్రీ ప్రాథమిక విద్య 1, ప్రి ప్రాథమిక విద్య 2 ద్వారా విద్యార్థులకు ప్రత్యేక ఇస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరస్ స్కీం (ఎఫ్‌ఎల్‌ఎన్) కింద ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు, టీచింగ్ అట్ రైట్ లెవెల్ ( టీఎఆర్‌ఎల్ ) స్కీం క్రింద మూడు నాలుగు ఐద వ తరగతి విద్యార్థులకు, వారి స్థాయిని బట్టి బోధన చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ ఫోన్లను ఉపయోగిస్తూ ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులకు ఎమ్మెస్సీ సైకాలజీ చదివిన ఏడు మంది ప్రత్యేక రిసోర్స్ పర్సన్ను ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 ఒక్క భవితా కేంద్రాలలో కౌన్సెలింగ్ పొందుతున్న మూడు వేల మంది విద్యార్థులకు 66 మంది సహిత విద్య రిసోర్స్ పర్సన్స్ లను సేవలను వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మూడు రోజుల క్రితం ఎంపిక చేసిన 297 మంది బుద్ధి మన్యం గల విద్యార్థులకు ప్రత్యేక ఉపకారణాలను అందించినట్లు వెల్లడించారు. జిల్లాలోని 8 కేబిజీవిలకు ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆరు నుంచి 12వ తరగతి వరకు చదువుకునేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు అర్హులన్నారు. ప్రతి కే బిజీవిలో ఆరు నుంచి పదవ తరగతి వరకు 60 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు.

## మెప్మా సంఘ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మెప్మా సంఘ సభ్యులను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మంగళవారం అభినందించారు. ఎస్ హెచ్ జి ఉత్పత్తులను ఆన్లైన్ ప్లాట్ ఫాం ద్వారా మార్చ్ 8 న లక్ష పదమూడు వేల పై చిలుకు కొనుగోలు చేసిన సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ను సాధించారు. దీంతో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ వారందరిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వి రమణారెడ్డి, మెప్మా సిఎంఎం బాబా, సీవో లు, ఆర్పీలు టీడీపీ నాయకులు ఖాజాపీర్, నాగరాజు, మదన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా ప్రజలకు
# వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎపిఎస్ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ప్రయాణికుల సౌకర్యార్థం ఓ ఆర్ ఎస్ సెంటర్ ను మంగళవారం ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ... వేసవి దృష్ట్యా జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణగా ధరించాలని సూచించారు. ద్రవ పదార్థాలు, పళ్ళరసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి తడి బట్టతో శరీరాన్ని బాగా తుడిచి ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘ రోగాలతో బాధపడేవారు( హై రిస్కు) వడ దెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం ప్రయాణికులకు ఓఆర్ఎస్. ప్యాకెట్స్ తో బాటు వడ దెబ్బపై కర పత్రాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టిసి రీజనల్ మేనేజర్ నరసింహులు, డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసరావ్, డాక్టర్ పద్మా వతి, డాక్టర్ దీప్తి, జిల్లా ఎపిడెమి లాజిస్ట్ డాక్టర్ లావణ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామ చంద్ర నాయుడు, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ ఆశాకార్యకర్తలు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోస్టల్ షిప్పింగ్ బిల్లు - 2024
# భారత సముద్ర రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు

**- - తిరుపతి ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పార్లమెం ట్‌లో కోస్టల్ షిప్పింగ్ బిల్లు 2025పై మంగళవారం జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ బిల్లు భారతీయ సముద్ర రవాణా రంగాన్ని విప్లవాత్మకంగా మారుస్తుందన్నారు. ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. కోస్టింగ్ ట్రేడ్ కోసం డైరెక్టర్ జనరల్ లైసెన్స్ మంజూరు చేసే విధానాన్ని సరళతరం చేయడం ద్వారా స్థానిక ఆపరేటర్లు మరింత ఎక్కువగా కోస్టల్ షిప్పింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. కోస్టల్ షిప్పింగ్‌ను అంతర్గత జలమార్గాలతో అనుసంధానం చేయడం వలన అనేక రవాణా మార్గాలను కలిపి ఒక సమగ్ర వ్యవస్థగా రూపొందించడంతో రవాణా ఖర్చులను తగ్గించడంతో పాటు దేశీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. భారతదేశంలో నిర్మించిన నౌకలను ప్రోత్సహించడం వలన దేశీయ నౌకా నిర్మాణ పరిశ్రమ అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కోస్టల్ షిప్పింగ్‌కు సంబంధించిన జాతీయ డేటాబేస్‌ను ఏర్పాటు చేయడంతో పారదర్శకత పెరిగి మరింత సమాచారం మార్పిడికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నిబంధనలు భారతీయ సముద్ర రవాణా రంగాన్ని ఆధునీకరించడానికి, దేశీయ కంపెనీల ప్రోత్సాహానికి, జాతీయ భద్రతను మెరుగుపరిచేందుకు ఎంతో దోహద పడతాయని తెలిపారు. విదేశీ నౌకలపై విధించిన లైసెన్స్ షరతులు అంతర్జాతీయ వాణిజ్యంపై, విదేశీ పెట్టుబడులపై ఏ విధమైన ప్రభావం చూపుతాయి? ఈ బిల్లులో ప్రవేశపెట్టిన కఠినమైన జరిమానాలు చిన్న వ్యాపారాలను తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదం ఉందా, చిన్న కంపెనీలను రక్షించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోబడతాయి, ఈ నిబంధన ద్వారా మినహాయింపులు, అధికార ప్రదానం చేయబడుతుంది, దీని అమలు సమానంగా ఉండేలా ఎలా నిర్ధారించబడుతుంది, కోస్టల్ షిప్పింగ్‌ను అంతర్గత జల మార్గాలతో అనుసంధానం చేయడాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు ఏయే చర్యలు తీసుకోబడతాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భారతదేశంలో రెండవ అతిపెద్ద తీరరేఖ కలిగిన రాష్ట్రంగా, కొత్త నౌకాశ్రయాలు అభివృద్ధి చేయడంలో అగ్రగామిగా ఉంది. ఈ బిల్లు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంత వరకు సహాయపడగలధు వంటి అంశాలని వివరించాలి అని కోరారు.

# పెన్షనర్ల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి చంద్రబాబు

**- ఇండ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ...**
**- ఏపీ బీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి లీడర్ హేమావతి**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** పెన్షనర్ల పాలిట ఆశాజ్యోతి గా తమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖ్యాతి ఘటించారని ఆయన మానస పుత్రికగా పేరుందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. మంగళవారం 32 వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత విజన్‌ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేని ప్రతిపక్షం హోదా లేకపోయినా వైకాపా నాయకులు అర్థరహితమైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌ను అందిపుచ్చుకున్న చిత్తూరు డైనమిక్ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే గురజాల అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను కేటాయించమని ప్రసంగించారని, గురజాల జగన్ మోహన్ కోరికను ప్రభుత్వం అంగీకరించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని హామీ ఇచ్చారన్నారు. గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పై ప్రసంగించేందుకు ముందుకు రాలేకపోయారని తెలిపారు. 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్ , మహిళ పోలీస్ తేజ వార్డు కార్యదర్శులు కిషోర్,మోహన్, రెడ్డి ప్రసాద్, కిషోర్,షాహినూర్, హారిక , దుర్గ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య ఫించన్ పంపిణీలో ఎమ్మెల్యే కోనేటి



**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్ న్యూస్:** మండలంలో మంగళవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం సుడిగాలి పర్యటన నిర్వహించారు ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటవ తేదీనే ఫించన్ పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంతోషం వ్యక్తం చేశారు.మంగళవారం ఉదయం సత్యవేడు నియోజకవర్గం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కంపాలెం గ్రామంలో వృద్ధులకు ఎమ్మెల్యే ఫించన్ పంపిణీ చేశారు. అనంతరం కాంపాలెం హరిజనవాడలో సిసి రోడ్డును ప్రారంభించారు తదుపరి గా బుచ్చిరాయుడు కండ్రిగలోని బీసీ కాలనీలో డయాలసిస్ పేషెంట్ ఇవ్వడం జరిగినది తదుపరి అగ్రికల్చర్ కార్యాలయం నందు అర్హులైన రైతులకు రోటవేటర్లు ట్రాక్టర్ నగలను పంపిణీ చేశారు తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బందిని పరిశీలించి అక్కడ వైద్య సిబ్బంది కొరతను గమనించి త్వరలోనే ఉన్నత స్థాయి అధికారులకు చెప్పి సిబ్బందిని నియమింప చేస్తానని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూములు చాలా తక్కువగా ఉన్నాయని అదనపు గదులను ఏర్పాటు చేపిస్తామని డాక్టర్ విద్యాసాగర్ వద్ద ఎమ్మెల్యే బీపీ చెక్ చేయించుకోవడం కూడా జరిగినదనిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం వృద్ధలతో పాటు వితంతువులు, ప్రత్యేక అవసరాల వారు, తలసేమియా, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఇలా అన్నీ వర్గాల బాధితులకు చంద్రన్న ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫించన్ పెంచి పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఫించన్ పంపిణీ చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు చేసే మేలును వివరించారు.



# నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా బుధవారం "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరణ జరుగుతుందన్నారు.

# స్టేట్ ఆఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ అభివృద్ధికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలి

**- పాఠశాల నిర్మాణ పనులను నాణ్యత, ప్రణాళికతో పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణనారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రంగంపేట (6 నుండి 10 వ తరగతి) జిల్లా పరిషత్ హై స్కూల్ ను స్టేట్ అఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ కు సంబంధించిన పనులను వచ్చే అకాడమిక్ లోపు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు రంగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి నిర్మాణం పురోగతిపై తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా విద్యాశాఖాదికారి కె.వి.ఎన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, శ్రీ సిటీ ప్రతి నిధులలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు తమ స్వగ్రామమైన స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధిలో భాగంగా చంద్రగిరి మండలం రంగంపేట గ్రామంలోని జడ్పీ హై స్కూల్ పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధికి సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ పాటశాలలో హై లెవెల్ స్ట్రక్చర్ తో అన్ని హంగులతో కూడిన వంట గది, డైనింగ్ హాల్, మరుగు దొడ్లు, త్రాగు నీరు, కంప్యూటర్ ల్యాబ్, ఐ ఎఫ్ పి ప్యానెల్స్, అడ్వాన్స్ స్మార్ట్ క్లాస్ రూమ్స్, స్పోర్ట్స్ కిట్స్, ప్లే గ్రౌండ్, పాత్ వే, సైన్సు ల్యాబ్ తదితర మౌలిక వసతులను అత్యాధునిక పద్ధతి లో మంచి ప్రణాళికతో నాణ్యత కలిగిన నిర్మాణ చేపట్టాలని తెలిపారు. ఈ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు వచ్చే అకడిమిక్ కు పనులు పూర్తి అయ్యేలా పూర్తిస్థాయిలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ పాఠశాల అభివృద్ధి చెందడం వలన విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోక నాథం, చంద్రగిరి తాసిల్దారు శివరాం, పిడి డిఆర్డిఏ శోభన్ బాబు, రంగంపేట ఎం ఈ లు, హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.





# భక్తులకు మజ్జిగ పంపిణీ : ఈఓ

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో క్యూలైన్లో వచ్చే భక్తులకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం నుండి క్యూలైన్ల వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం సేపట్టినట్లు ఈవో టి బాపి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్ మాలిక్, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగ భూషణం యాదవ్. దేవస్థానం అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మూగజీవాల తాగునీటి తొట్టెలు ఏర్పాటు

**– పశువులు నీటి తొట్టె నిర్మాణాలకు భూమి పూజ చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** వేసవి కాలం దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా దాహం తీర్చడానికి జిల్లా అంతట ప్రత్యేక పశువుల నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం నారాయణవనం మండలం నందు జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ డ్వామా పి డి శ్రీనివాస ప్రసాద్ తో కలిసి పశువులు నీటి తొట్టె నిర్మాణాల భూమి పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ పథకం నిధులతో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రత్యేక నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1612 నీటి తొట్టెల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, వాటి నిర్మాణాల కోసం ఒక్కొక్క నీటి తొట్టె కు రూ. 33200 ఖర్చు అవుతుందని తెలిపారు. రెండు వారాలలో అన్ని ప్రాంతాల్లో నిర్మాణాలను ఏర్పాటు చేసేలా పనులు పూర్తి చేయాలని డ్రామా పిడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేఖర్, తాసిల్దార్ జయరాములు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై విశ్వనాథ నాయుడుకు పరామర్శ



**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక ఎస్సై విశ్వనాథ నాయుడు ఇటీవలే జరిగిన యాక్సిడెంట్ కారణంగా తిరుపతి లోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బి యన్ కండ్రిగ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతనేని మణి నాయుడు నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్‌తో ఆరణి సుధాకర్ రెడ్డితో కలిసి ఆరోగ్యం పై డాక్టర్లు ను ఆరాతీసి ఎస్సైని పరామర్శించారు.వీరితో పాటు బీరేంద్ర రాజు భాను ప్రకాష్ రెడ్డి వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గురునాథం కూడా పరామర్శించారు.

# తల్లిపాలకు కులమతాలు లేవు




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తల్లిపాలకు ఎటువంటి కులమత బేధాలు లేవని, ఆకలి తెరిచి బిడ్డ ఆరోగ్యవంతంగా జీవించడానికి తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయని రోటరీ మిల్క్ బ్యాంకు ప్రాజెక్ట్ చైర్మన్ రొటేరియన్ దామోదరం తెలిపారు. ఈనెల మూడవ తేదీన ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీనివాసులతో పాటు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ పాటు ప్రముఖులు హాజరుకానున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలీసెట్ విద్యార్థులకు ఉచిత శిక్షణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయదలిచిన విద్యార్థులకు తమ కళాశాల సరుకులు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు కుప్పం పట్టణంలోని డాక్టర్ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్నాథరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు త్వరితగతిన ఉపాధి పొందవచ్చని తెలిపారు. పదవ తరగతి పరీక్ష రాసిన వారు, పాస్ అయిన వారు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని, ఉత్సాహవంతులు ఈనెల 15వ తేదీ లోపున పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయడానికి అర్జీ చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ చేయదలచుకున్న వారు పదవ తరగతి హాల్ టికెట్, ఓటిపి నమోదుకు, ఆన్లైన్ ద్వారా ప్రవేశ పరీక్షా రుసుము చెల్లించడానికి అణువుగా సెల్ఫోన్, పాస్పోర్ట్ సైజు కలర్ ఫోటో తీసుకురావాలని సూచించారు. అర్జీ చేసుకోవడానికి తమ కళాశాల తరఫున సహకారం అందిస్తామన్నారు. అలాగే పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తామని, ఏప్రిల్ మూడవ తేదీ నుండి శిక్షణ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఉంటుందని తెలిపారు. శిక్షణ తరగతులకు వచ్చే విద్యార్థులు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు అర్జీ చేసుకున్న రసీదు, పదవ తరగతి భౌతిక, రసాయన, గణిత శాస్త్రాల పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు తీసుకురావాలని సూచించారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సైతం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

# చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి మునిసిపాలిటీల పరిధిలోని చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి చెరువుల సుందరీకరణ పనులు పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధి లోని చెరువుల ఆక్రమణ, సప్లై చానల్స్ పురోగతి పక్కగా సరిచూసుకొని సుందరీకరణ అభివృద్ధి పనులను ప్రణాలిక బద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. పూల మొక్కలు ఏర్పాటు చేసి పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ట్యాంకుల వద్ద సప్లై చానల్స్ కూడా పునరుద్ధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కాళహస్తి రివెన్యూ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్ ఈ శారద, జిల్లా మత్స్య శాఖ అదికారి నాగరాజు, ఏ డి సర్వేయర్ అరుణ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, తుడ ఎస్ ఈ కృష్ణారెడ్డి, తాసిల్దారులు భాగ్యలక్ష్మి, రామంజనేయులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ స్కూళ్ల యాజమాన్యంతో ఆర్టీఓ సమావేశం





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలోని లైట్ మోటార్ వాహనాల హెవీ మోటర్ వాహనాల డ్రైవింగ్ స్కూల్స్ వారితో మంగళవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరిలో జారీ చేసిన నూతన మార్గదర్శకాలను అనుసరించి ప్రతి జిల్లాలో ఒక డ్రైవింగ్ శిక్షణ సంస్థను నెలకొల్పవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు. ఈ యొక్క డ్రైవింగ్ శిక్షణా సంస్థని జిల్లా ప్రధాన కార్యాలయం తిరుపతిలో కానీ గ్రామీణ ప్రాంతంలో కానీ ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ సంస్థ ఏర్పాటుకు జిల్లాలోని పాలిటెక్నిక్ సంస్థలు, కో ఆపరేటివ్ సొసైటీ, వాహన తయారీ దారులు ప్రధాన డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యం ఏర్పాటు చేయవచ్చు. విధిగా రెండు ఎకరాల స్థలం సొంతంగా కానీ లీజుకు కానీ తీసుకొని ఏర్పాటు చేసుకోవాలి. జిల్లాలో పది లక్షల నుంచి 20 లక్షల జనాభా వరకు ఒక డ్రైవింగ్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసుకొన వచ్చును.జిల్లాలో 20 లక్షల జనాభా నుంచి 30 లక్షల జనాభా ఉన్నపక్షంలో రెండు డ్రైవింగ్ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసుకోనవచ్చు. ఆధునిక సాంకేతికతో డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ఏర్పాటు చేసుకోవాలని రెండు క్లాస్ తరగతులు, డ్రైవింగ్ శిక్షణ సహాయకులు ఇరువురు, సిములేటర్స్ వర్క్ షాప్ ఉండాలని తెలియచేశారు. ప్రభుత్వం 85% ఆర్థిక సహాయం ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు నుంచి శిక్షణ సంస్థ ఏర్పాటు కొరకై ఇవ్వబడుతుంది. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం ప్రాజెక్టు వ్యయం భూమి ధరతో సంబంధం లేకుండా 2.5 కోట్ల రూపాయల పరిధి దాట రాదు. ప్రాజెక్టు అనుమతించిన 18 మాసాల లోపల డ్రైవింగ్ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. 2026 మార్చి 31 వ తారీకు లోపల మాత్రమే దరఖాస్తులకు అవకాశం ఉంటుంది ఈ శిక్షణ సంస్థలో మోటార్ సైకిల్ కారు హెవీ వాహనాల సంబంధించిన డ్రైవింగ్ ఆధునిక పద్ధతిలో జరపబడుతుందని ఆ శిక్షణ సంస్థ ఇచ్చే ఫారం 5 రవాణా శాఖ కార్యాలయంలో దాఖలు చేయడం వల్ల విడిగా డ్రైవింగ్ టెస్ట్ నకు హాజరు కావాల్సిన అవసరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి విజయ ప్రశాంతి, సీనియర్ సహాయకుడు యువ కిషోర్ పాల్గొన్నారు.




# ఆస్తి రాయించుకుని తండ్రిని గెంటేసిన కొడుకు

**– తన ఆస్తి తనకి ఇప్పించమని గ్రీవెన్స్ డే లో డిఎస్పికి ఫిర్యాదు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మండల పరిసర ప్రాంతాల నుండి చాలా ఫిర్యాదులు వచ్చాయి అందులో భాగంగానే చదల్లా గ్రామానికి చెందిన జి రామయ్య కుమారుడుకృష్ణప్ప75 తనకు ఆరు మంది సంతానమని తన భార్య చనిపోయిన తర్వాత రెండవ కుమారుని దగ్గర ఉన్నాననితనకు గతంలో 12.5 ఎకరముల పొలం కలదని తను రెండో కుమారుడైన దేవరజులు తన భార్య పేరు మీద గత మూడు సంవత్సరాల ముందే 10 ఎకరాలు రాయించుకున్నాడని ఆ స్థలాన్ని ఎవరికో అమ్మేశారని తర్వాత ఈ మధ్యకాలంలో 2.5 ఎక రాల భూమిని తన పేరు మీద వీలునామా రాయమని కోరాడని నన్ను సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర తీసుకువెళ్లి సంతకాలు చేయిం చుకున్నాడని తర్వాత నన్ను ఇంట్లో నుండి గెంటేసి కొడుకు కోడలు ఇద్దరు బెంగుళూరు వెళ్లిపోయారని, ఇప్పుడు 2.5 ఎకరాల పొలం తన కుమారుని పేరుతో రిజిస్ట అయిందని తెలిసిందని నా 2.5 ఎకరాల పొలాన్ని నాకు ఇప్పించాలని డిఎస్పి ప్రభాకర్ కు గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేశారు. స్పందించిన డిఎస్పి ఆర్డీవో కి నీ వినతిని పంపుతాం చట్టపరంగా నీ ఆస్తిని నీకు వచ్చేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పాలసముద్రం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు మండలం ఎల్లెపల్లి పంచాయితీ ఎల్లెపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను వాలంటీర్లు లేకుండానే పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ ఇవ్వడంతో వారిసంతోషానికి అవధులు లేవని అన్నారు రానున్న రోజులలో రాష్ట్ర అభివృద్ధి బాటలో నడిపి రాష్ట్రం రాష్ట్ర ప్రజలు సస్యశ్యామలముగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యములో అవుతుందని అన్నారు అదేవిధంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ఆధ్వర్యంలో గంగాధర్ నెల్లూరు నియోజవర్గము ఒక పరిశ్రమ హబుగా త్వరలోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ వీఆర్వో లోకనాథం వెల్ఫేర్ సెంటర్ హైమావతి మహిళా పోలీస్ మౌనిక ఆర్టికల్చర్ కవిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్ అసిస్టెంట్ చిన్నబ్బా పంచాయతీ సర్వేరు మధు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# "ఎన్టీఆర్ భరోస" పెన్షన్లు పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో సోమవారం ఉదయం లబ్ధిదారులకు "ఎన్టీ ఆర్ భరోస" పెన్షన్ ఇంటి వద్దకే వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, తుమ్మలగుంట గ్రామ కమిటీ అధ్యక్షులు బిరుదాల. భాస్కర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ రాష్ట్రంలో విప్లవాత్మకంగా అమలవుతుందని లబ్ధిదారులందరూ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు,పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. నాయకులు బిరుదాల క్రిష్ణారెడ్డి, ఓ.కేశవులుశెట్టి,మాజీ ఎంపీటీసీ ఎస్.సరస్వతి యం.జయరామి రెడ్డి, బి.తులసీరామి రెడ్డి, జి.సుబ్రమణ్యం, పి.జయచంద్రా రెడ్డి,కిషోర్ కుమార్, ఎస్.వెంకటేశ నాయుడు, పి.మనోహరయ్య,యం.సుబ్బారెడ్డి, ఎస్.మహేష్, గణేష్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 95.34 శాతం పింఛన్లు పంపిణీ : కమిషనర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వారు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని వార్డు సచివాలయాల సెక్రటరీల ద్వారా ఏప్రిల్ 2025 మాసపు పెన్షన్లు 1-4-2025 మంగళవారం ఉదయం 6 గంటల నుండి సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారుల ఇంటింటి వెళ్లి పంపిణీ 100 శాతం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎన్షన్ మొత్తం లబ్ధిదారులు4524 మందికి గాను 4313 మంది లబ్ధిదారులకు 95.34 శాతంతో పెన్షన్ పంపిణీ చేయడమైనదని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.

# శోభాయాత్రను జయప్రదం చేయండి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఈనెల 6వ తారీఖున శ్రీ రామ నవమి సందర్భంగా నగరంలో శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించు శ్రీ రామ శోభాయాత్ర బైకు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక 28వ డివిజన్ వినాయకపురంలో కరపత్రాలు పంపిణీ చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పెద్దలు శ్రీ బాలాజీ,, స్థానిక మాజీ కార్పొరేటర్ కృపానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందూ బంధువు తప్పక ఈ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసులు, షణ్ముగం, గుణశేఖర్, ఏలుమలై, శేఖర్, గోవిందరాజులు, రఘు స్వామి, లాయర్ ఆనంద్, జిరాక్స్ శీనా, మణిగండన్, రమేష్, గౌరి శంకర్, ధనశేఖర్, వాసు, రామకృష్ణ ఆచ్చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల్లో తిరునగరి

(మొదటిపేజీ తరువాయి)

విస్తరిస్తున్నారు. తద్వారా వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. బైరాగి పట్టేడలో అనేక మంది నివాసాలుగా ఉంటున్నారు. వారు తమ వాహనాలను ఆ రహదారిపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




**కొర్లగుంట జంక్షన్...** ఇక్కడ రోడ్డు కిరువైపులా మొత్తం సెకండ్ హ్యాండ్ వాహనాలు ఆ అమ్మె ప్రాంతం ,ఫైనాన్స్ కంపెనీలు హోటల్స్ ఎక్కువగా ఉన్నాయి పెద్ద పెద్ద షాపులు అధికంగా ఉన్నాయి అయినా రోడ్డు కిరువైపులా ఆక్రమణతో నిత్యం గురవుతుంది దానికి తోడు తిరుమల వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలన్నా తర్వాత అలిపిరి ,కపిలతీర్థం వెళ్లాలన్న ఈ క్రింది మార్గంలో తిరుపతిలోకి రావాలి ,అతి రద్దీగా ఉండే ప్రాంతం ఈ ఏరియానే చెప్పవచ్చు,



**గాంధీ రోడ్డు...** అతి రద్దీగా ఉండే ప్రాంతమైన గాంధీ రోడ్‌లో రోడ్డుకు ఇరువైపులా షాపులుతో ద్విచక్ర వాహనాలు పోవడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటుంది ఒకపక్క వ్యాపారులు ,మరోపక్క బట్టల షాపులు అధికంగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది,

**అధికారులు చూసీ చూడనట్లుగా...** ఈ రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నామ మాత్రంగా వ్యవహరించి వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్యేలకు పీజీఆర్ఎస్ లాగిన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ శాఖలకు ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారు. పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయి? ఎన్ని రీఓపెన్ అయ్యాయి అన్న సమాచారాన్ని ఎమ్మెల్యేలు పరిశీలించవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా నియోజకవర్గ స్థాయిలో ఏ శాఖకు ఎన్ని అర్జీలు వచ్చాయి అనే విషయాన్ని ఎమ్మెల్యేలు స్వయంగా పర్యవేక్షించే వీలు కలిగింది.

**ముందు వరుసలో మన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్...** ప్రజల సమస్యలు పరిష్కరించడంలో గురజాల జగన్ మోహన్ ముందు వరుసలో ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండే క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. ఫోన్ ఇన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ప్రజల అందించిన వినుతులపై అధికారులతో క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించి అధిక శాతం సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకున్నారు. తాజాగా ప్రతి బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదుల



స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అందే వినతులను నేరుగా "పిజిఆర్ఎస్" వెబ్ సైట్లో నమోదు చేస్తున్నారు. గత కొన్ని వారాలు నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో అందిన వినితులను ఆన్లైన్లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపారు.

**సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి...** ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలు అందించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కచ్చితంగా విచారణ చేయాలి. విచారణ నివేదికలతో పాటు, సమస్యల పరిష్కరించిన తీరును తగిన రిపోర్టులతో "పీజీ ఆర్ఎస్" లో అప్లోడ్ చేయాలి. ప్రజల సమస్యల పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి. "పీజీ ఆర్ఎస్" లో వినతుల పరిష్కారం తీరును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తాను.



# ఎమ్మెల్యే ఆదిమూలం రూ.24 లక్షలు సీసీ రోడ్లు ప్రారంభం

### పశువుల నీటి తొట్టి భూమి పూజ

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** మండలంలో రూ.24 లక్షలతో నిర్మించిన 3 సీసీ రోడ్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కాంపాలెంలో రూ.3లక్షలు, బిఎన్ కండ్రిగ బీసీ కాలనీలో రూ.11.00 లక్షలు, పద్మావతి పురంలో రూ.10 లక్షలు వెచ్చించి మూడు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. వీటన్నింటినీ నేడు ప్రారంభోత్సవం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సముద్రాల రవి నాయుడు, ముని చంద్రనాయుడు, కార్తీక్ నాయుడు, ఎక్స్ జడ్పిటిసి వీర రాఘవులు, మునెయ్య నాయుడు, భూపయ్య రామనాథం, గోపి వెంకటరత్నం పాల్గొన్నారు.



# హనుమంత వాహనంపై పట్టాభి రాముడు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** కోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధి గాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు ప్రాచీన వ్మాయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీవైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి,చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

